RNI NO : APTEL/2022/82921

# మహాన్ న్యూస్

నిజం మా నైజం

తెలుగు దిన పత్రిక

మంగళవారం 19 మే 2026 | ఎడిటర్ : ఈథ సుజాత | సంపుటి : 12 | సంచిక : 277 | పేజీలు : 8 | వెల : 4/-

Circulated by Hyderabad, Khammam, Medak, Sangareddy, Siddipet, Nalgonda Ananthapur, Kadapa, Chittor, Vishakapatanam

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న మహాన్ న్యూస్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 76740 77551



## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు కీలక నిర్ణయం

- ఇకపై ఇమామ్‌లు, ముయజ్జిన్‌లు, ఆలయ పూజారులకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనం నిలిపివేయాలని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం
- రాష్ట్రంలో మతపరమైన ప్రోత్సాహకాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటన



## రోడ్లపై నమాజ్ వద్దు..

- ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలి..
- రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..?
- ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే.
- యూపీ సీఎం యోగి సంచలన వ్యాఖ్యలు

# పాలనలో కొత్త ట్రెండ్

- సీఎంలతోనే హోంశాఖలు
- ముఖ్యమంత్రులే హోం వంటి పవర్ ఫుల్ శాఖలను స్వయంగా చూస్తున్నారు
- నిజానికి రాష్ట్రాలలో కానీ కేంద్రంలో కానీ కీలకమైన శాఖగా నంబర్ టూగా హోం శాఖ ఉంటుంది
- లా అండ్ ఆర్డర్ తో ముడి పడి ఉన్న ఈ శాఖ ఎంతో ఇంపార్టెంట్‌గా ఉంటుంది.
- ఒక విధంగా చెప్పాలీ అంటే హోం మంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని గతంలో చెప్పుకునే వారు
- సీనియర్ మోస్ట్ లీడర్ కి ఈ శాఖ కట్టబెట్టేవారు
- దేశంలో సగం రాష్ట్రాలలో ముఖ్యమంత్రులే హోం మంత్రులుగా ఉంటున్నారు



హైదరాబాద్

ఈ దేశంలో కొత్త ట్రెండ్ పాలనలో సాగుతోంది. ముఖ్య మంత్రులే హోం వంటి పవర్ ఫుల్ శాఖలను స్వయంగా చూస్తున్నారు. నిజానికి రాష్ట్రాలలో కానీ కేంద్రంలో కానీ కీలక మైన శాఖగా నంబర్ టూగా హోం శాఖ ఉంటుంది. లా అండ్ ఆర్డర్ తో ముడి పడి ఉన్న ఈ శాఖ ఎంతో ఇంపార్టెంట్ గా ఉంటుంది. రాజకీయంగా కూడా ఈ శాఖకు ఉన్న గ్లామర్ వేరుగా ఉంటుంది. ఒక విధంగా చెప్పాలీ అంటే హోం మంత్రి అంటే వెయిటింగ్ చీఫ్ మినిస్టర్ అని గతంలో చెప్పుకునే వారు. సీనియర్ మోస్ట్ లీడర్ కి ఈ శాఖ - మిగతా3లో



## నేడు, రేపు వర్షాలు

- రెండు రోజుల తర్వాత నుంచి మరింత పెరగనున్న ఎండలు
- రాష్ట్రంలో రెండు రోజుల పాటు తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం
- రెండు రోజుల తర్వాత నుంచి రాష్ట్రవ్యాప్తంగా మరింత పెరగనున్న ఎండ తీవ్రత



## అంతర్జాతీయ తీవ్రవాదాన్ని అంతం చేయాలి

- సైనిక ఘర్షణలతో యుద్ధాలకు పరిష్కారం లభించదు
- చర్చలతోనే శాంతి స్థాపన.. నార్వేలో ప్రధాని మోదీ వ్యాఖ్య
- రష్యా-ఉక్రెయిన్, మిడిల్ ఈస్ట్ యుద్ధాల్ని చర్చలు, దౌత్యమార్గాల ద్వారా ఆపాలి

## సింహాల రక్షణకూ 'ఏఐ'




- గిర్ అడవుల్లో పైలట్ ప్రాజెక్టు
- ఏఐ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎలా పనిచేస్తుంది
- ఎక్కడికక్కడ సీసీటీవీ కెమెరాలు, స్పీడ్ డిస్‌ప్లేల ఏర్పాటు
- వాహనాల వేగ పరిమితి గంటకు 30 కి.మీ మాత్రమే
- అతివేగంతో దూసుకెళ్తే, కమాండ్ కంట్రోల్ సెంటరుకు అలర్ట్
- రైల్వే ట్రాక్‌పై సింహం అడుగుపెట్టగానే అలర్ట్

### తెలంగాణ వడ్లకు కర్ణాటకలో

## భారీగా డిమాండ్

- ప్రధాన కారణం అదే
- తుంగభద్ర డ్యాంకు మరమ్మతులతో 3 కీలక జిల్లాల్లో క్రాప్ హాలిడే
- కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేసిన మంత్రి ఉత్తమ్
- ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడున్న సర్కారు



హైదరాబాద్

రాష్ట్రంలో యాసంగి సీజన్‌లో వస్తున్న వడ్లలో సన్నాలకు పక్క రాష్ట్రాల్లో డిమాండ్ బాగా ఉంది. మరీ ముఖ్యంగా కర్ణాటకలోని కొన్ని జిల్లాల్లో డిమాండ్ ఎక్కువగా ఉంది. తెలంగాణ రాష్ట్రంలో అయితే నారాయణపేట, గద్వాల జిల్లాలతో పాటు నిజామాబాద్ జిల్లాలోని బోధన్ నియోజకవర్గంలో పండించిన సన్న ధాన్యాన్ని అధికంగా కర్ణాటక వ్యాపారులే పెద్ద ఎత్తున కొనుగోలు చేస్తున్నారు. అంతేకాదు మహబూబ్ నగర్, వికారాబాద్ జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి. ప్రస్తుతం - మిగతా3లో

## కేరళ సీఎంగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం

- ఖర్గే, రాహుల్, రేవంత్ హాజరు
- కేరళలో కొలువుదీరిన యూడీఎఫ్ ప్రభుత్వం
- ముఖ్యమంత్రిగా వీడీ సతీశన్ ప్రమాణ స్వీకారం
- 20మంది మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించిన గవర్నర్





## చైనాలో భూకంపం..

- రిక్టర్ స్కేలుపై 5.2 తీవ్రత నమోదు
- ఈ భూకంపం మూలంగా జరిగిన ప్రమాదాల్లో ఇద్దరు మృతి
- భూకంపం నేపథ్యంలో రవాణాకు అంతరాయం

# సోషల్ మీడియా పోస్టులపై నిఘా

- శాంతి-భద్రతల పరిరక్షణలో సరికొత్త అస్త్రం 'సాక్ఐ'..
- ఏఐతో సోషల్ మీడియాపై నిరంతర నిఘా
- హైదరాబాద్ సిటీ పోలీసులు సోషల్ మీడియాలో విద్వేషాలు, తప్పుడు ప్రచారాలను గుర్తించి అరికట్టేందుకు ఏఐ ఆధారిత 'సాక్ఐ'
- ఈ వ్యవస్థ ద్వారా శాంతిభద్రతలకు భంగం కలిగించే కార్యకలాపాలు, అసాంఘిక శక్తుల కదలికలను పోలీసులు సమర్థంగా పర్యవేక్షించనున్నారు
- దీంతో పోలీసులకు నేరాలను అరికట్టేందుకు పోలీసులకు సరికొత్త అస్త్రం దొరికినట్లయింది.





హైదరాబాద్

సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో ఎప్పుడూ ముందుండే హైదరాబాద్ సిటీ పోలీస్ విభాగం, సామాజిక మాధ్యమాల్లో విద్వేషాలను రెచ్చగొట్టే వారిపై ఉక్కుపాదం మోపేందుకు సోషల్ మీడియా అబ్జర్వేషన్ అండ్ సైబర్ ఇంటెలిజెన్స్ పేరుతో సరికొత్త కృత్రిమ మేధ ఆధారిత అప్లికేషన్‌ను ప్రారంభించింది. నగరంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ఆన్‌లైన్ వేదికలపై తప్పుడు ప్రచారాలు చేసే వారిని పసిగట్టడంతో పాటు, అసాంఘిక శక్తుల కదలికలను ఎప్పటికప్పుడు విశ్లేషించేందుకు ఈ అత్యాధునిక వ్యవస్థను హైదరాబాద్ పోలీస్ ఐటీ విభాగం రూపొందించింది. గతంలో సోషల్ మీడియా పర్యవేక్షణకు భారీగా సిబ్బంది అవసరమవ్వడమే కాకుండా గంటల తరబడి మాన్యువల్‌గా శ్రమించాల్సి వచ్చేది. కానీ ఈ 'సాక్ ఐ' ద్వారా ఇకపై అన్నీ ఆటోమేటెడ్ పద్ధతిలో నిరంతరాయంగా - మిగతా3లో

## నీట్ పేపర్ లీక్‌పై పార్లమెంటరీ కమిటీ కీలక నిర్ణయం

- నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో సంస్కరణల అమలుతో పాటు పేపర్ లీక్ కేసును సమీక్షించాలని నిర్ణయం
- నీట్ ప్రశ్నపత్రం లీక్, కేసు దర్యాప్తు వివరాలు ఇవ్వాలన్న కమిటీ
- ఛైర్‌పర్సన్ ప్రదీప్ కుమార్ జోషి సహా ఇతర ఉన్నతాధికారులకు కమిటీ నోటీసులు జారీ



# ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బర్కడే ను కలిసిన సామాజిక కార్యకర్త న్యాయ విద్యార్థి సయ్యద్ కలీం



**మహాన్ న్యూస్ తెలుగు దినపత్రిక** నిర్మల్ జిల్లా ప్రతినిధి. నల్లోల్ల లక్ష్మణ్ ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే ను కలిసి సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ కోసం కృషి చేయాలని విన్నవించారు ప్రశ్నించే గొంతుకలకు ప్రధాన్యత కల్పించే విధంగా అన్ని శాఖల అధికారులకు సూచించాలని కోరారు ములుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు ఆర్టిఐ సామాజిక కార్యకర్తల ఫోరం ఉమ్మడి తెలుగు రాష్ట్రలతో పాటు వివిధ రాష్ట్రాలలో సమాచార హక్కు చట్టం పరిరక్షణతో పాటు మానవహక్కులు విద్యార్థులకు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు ఈ సందర్భంగా కేంద్ర సమాచార కమిషన్ మాడభూషి శ్రీధర్ రాసిన సమాచార హక్కు చట్టం- జన్మ హక్కు అనే పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కు బహూకరించారు. ములుగు జిల్లా హేమంత్ బర్కడే స్పందిస్తూ త్వరలోనే ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల్లో ఉన్న ఆర్టిఐ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యల కై ఆదేశించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బర్కడే (ఐఏఎస్ ) ను కలిసిన సామాజిక కార్యకర్త న్యాయ విద్యార్థి సయ్యద్ కలీం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే ను కలిసి సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ కోసం కృషి చేయాలని విన్నవించారు ప్రశ్నించే గొంతుకలకు ప్రధాన్యత కల్పించే విధంగా అన్ని శాఖల అధికారులకు సూచించాలని కోరారు ములుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు ఆర్టిఐ సామాజిక కార్యకర్తల ఫోరం ఉమ్మడి తెలుగు రాష్ట్రలతో పాటు వివిధ రాష్ట్రాలలో సమాచార హక్కు చట్టం పరిరక్షణతో పాటు మానవహక్కులు విద్యార్థులకు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు ఈ సందర్భంగా కేంద్ర సమాచార కమిషన్ మాడభూషి శ్రీధర్ రాసిన సమాచార హక్కు బహూకరించారు. ములుగు జిల్లా హేమంత్ బర్కడే స్పందిస్తూ త్వరలోనే ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల్లో ఉన్న ఆర్టిఐ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యల కై ఆదేశించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. పత్రిక ప్రకటన ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బర్కడే ను కలిసిన సామాజిక కార్యకర్త న్యాయ విద్యార్థి సయ్యద్ కలీం ములుగు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ములుగు జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడే ను కలిసి సమాచార హక్కు చట్టం 2005 పరిరక్షణ కోసం కృషి చేయాలని విన్నవించారు ప్రశ్నించే గొంతుకలకు ప్రధాన్యత కల్పించే విధంగా అన్ని శాఖల అధికారులకు సూచించాలని కోరారు ములుగు జిల్లాలో పెండింగ్ లో ఉన్న సమాచార హక్కు చట్టం దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు ఆర్టిఐ సామాజిక కార్యకర్తల ఫోరం ఉమ్మడి తెలుగు రాష్ట్రలతో పాటు వివిధ రాష్ట్రాలలో సమాచార హక్కు చట్టం పరిరక్షణతో పాటు మానవహక్కులు విద్యార్థులకు ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేస్తుందని తెలిపారు ఈ సందర్భంగా కేంద్ర సమాచార కమిషన్ మాడభూషి శ్రీధర్ రాసిన సమాచార హక్కు చట్టం- జన్మ హక్కు అనే పుస్తకాన్ని జిల్లా కలెక్టర్ కు బహూకరించారు. ములుగు జిల్లా హేమంత్ బర్కడే స్పందిస్తూ త్వరలోనే ములుగు జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖల్లో ఉన్న ఆర్టిఐ పెండింగ్ దరఖాస్తులను త్వరగా పరిష్కరించే విధంగా చర్యల కై ఆదేశించడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

## యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్న కర్నాటి మనోహర్ వారి కుటుంబ సభ్యులు



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది అనంతరం స్వామి వారి యొక్క ప్రాంగణంలో కర్నాటి మనోహర్ ఫ్యామిలీ అందరం కూడా ఒక ఫోటో దిగడం జరిగింది స్వామివారి దర్శనం చాలా బ్రహ్మాండంగా వీఐపీ దర్శనం లభించినందుకు వీఐపీ దర్శనం చేయించిన నా ఏకైక కుమారుడు కర్నాటి చంద్రకాంత్ వారి యొక్క స్నేహితులతో వారి యొక్క రాజకీయ పార్టీలో ఉన్నటువంటి విఐపి తో ఫోన్ చేయించి వీఐపీ దర్శనం చేయించిన నా కొడుకుకు మరియు వారి యొక్క స్నేహితునికి అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మీ డాడీ కర్నాటి మనోహర్ ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు తెలంగాణ పద్మశాలి సంఘం వైస్ చైర్మన్ మరియు ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి, మరియు స్వామివారిని దర్శించుకున్న వారిలో కర్నాటి కుటుంబ సభ్యులు కటికల కుటుంబ సభ్యులు పాల్గొని చాలా సంతోషంగా ఆనందంగా ఆదివారాన్ని గడిపి మా యొక్క పద్మశాలి భవనములో ఉండడం జరిగింది మరియు అక్కడ యాదగిరిగుట్ట అఖిల భారత పద్మశాలి యాదగిరిగుట్ట అధ్యక్షుడు నా తమ్ముడు కత్తుల సుదర్శన్ గారు వారి యొక్క గెస్ట్ హౌస్ ను మాకు ఇవ్వడం జరిగింది మరియు ఆ యొక్క గెస్ట్ హౌస్ లో మంచి ఏసీ తో ఆనందంగా ఆప్యాయంగా అందరం కూడా శనివారం రాత్రి నుండి ఆదివారం సాయంత్రం వరకు అక్కడనే గడిపి వంట వార్పు బయట చేసి రాత్రి మహేశ్వరం వచ్చే వరకు 9:30 జూఎ అయింది మరియు మీ ఈ యొక్క దర్శనం చేసుకున్న వారిలో కర్నాటి కుటుంబం, నుండి, కర్నాటి మనోహర్, కర్నాటి మీనాక్షి, కర్నాటి చంద్రకాంత్, కర్నాటి చైతన్య, కర్నాటి కలస్వి, మరియు కటికల కుటుంబం నుండి, కటికల ధనుంజయ, కటికల సాధన, కటికల మహేశ్వరి అందరం కూడా పాల్గొని ఆ యొక్క స్వామివారిని దర్శనం చేసుకొని స్వామి వారి యొక్క వాదాలకు నమస్కరించి స్వామివారి ఆశీర్వాదాలు పొందడం జరిగింది స్వామివారిని నేను కోరిన కోరిక ఏమిటి అనగా నా కుటుంబ సభ్యులు నా బిడ్డలు అల్లుళ్ళు నా మనవాళ్లు మనవరాలు మరియు నాకు సంబంధించిన నా స్నేహితులు అందరూ కూడా ఆనందంగా ఐశ్వర్యంగా ఉండి భార్య బిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ అందరి మేలుకోరే కర్నాటి మనోహర్ మహేశ్వరం

## మాజీ ఎమ్మెల్యే శ్రీ కూన శ్రీశైలం గౌడ్ దంపతులకు( కాంగ్రెస్) వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు.



**మహాన్ న్యూస్ మే 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.** కుతుబ్లాపూర్ నియోజకవర్గం రాడా మేస్త్రి నగర్ డివిజన్ లోని లెనిన్ నగర్ బస్తీ నూతన అధ్యక్షుడు పింగళి రాజారెడ్డి, మరియు వారి కమిటీ బృందం తో కలిసి మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ దంపతులకు ఈరోజు వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## పశ్చిమ బెంగాల్ సీఎం సువేందు కీలక నిర్ణయం

**కోల్‌కతా:** పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో మతపరమైన ప్రోత్సాహకాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ఇకపై ఇమామ్‌లు, ముయజ్జిన్‌లు, ఆలయ పూజారులకు ఇచ్చే నెలవారీ గౌరవ వేతనం నిలిపివేయాలని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయం తీసుకున్నారు. మతపరమైన గుర్తింపుల ఆధారంగా సంక్షేమ పథకాలు ఉండకూడదని సువేందు అధికారి నేతృత్వంలోని ప్రభుత్వం స్పష్టం చేసింది. జూన్ ఒకటి నుండి మతపరమైన వర్గీకరణ ఆధారంగా ఇచ్చే గౌరవ వేతనాల్ని నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటివరకు సమాచార, సాంస్కృతిక వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాలు, మదర్సా విద్యా శాఖల ద్వారా ఈ పథకాలు అమలులో ఉన్నాయి. అవి వచ్చేలా మొదటి తేదీ నుంచి నిలిచిపోనున్నాయి. 2012లో తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారి ఇమామ్‌లకు నెలకు రూ. 2,500 గౌరవ వేతనం ప్రకటించింది. ఆ తర్వాత ముయజ్జిన్‌లకు కూడా ఆర్థిక సహాయం అందించారు. 2020లో హిందూ పూజారులకు కూడా గౌరవ వేతనం ఇచ్చే పథకం ప్రారంభమైంది. మొదట రూ.1,000గా నిర్ణయించిన ఈ వేతనం 2026 ఎన్నికల ముందు రూ.2,000కి పెంచారు. అయితే, ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన బీజేపీ ప్రభుత్వం సంక్షేమ పథకాలు మతపరమైన గుర్తింపులపై ఆధారపడకూడదని స్పష్టం చేసింది. అందుకే ఈ పథకాలను నిలిపివేస్తూ, కోటా అర్హతను నిర్ణయించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనుంది. కోల్‌కత్తా హైకోర్టు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంది. మమతా బెనర్జీ ప్రభుత్వ కాలంలో నిధుల పంపిణీలో జరిగిన అవకతవకలపై దర్యాప్తు చేయడానికి రిటైర్డ్ జస్టిస్ బిశ్వజిత్ దాస్ ఆధ్వర్యంలో కమిషన్ ఏర్పాటు చేశారు. అలాగే, మహిళలపై జరిగిన దాడుల కేసులను పరిశీలించడానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేశారు. ఒక నెలలో నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం ఆశిస్తోంది.

## రోడ్లపై నమాజ్ వద్దు..

రోడ్లపై నమాజ్ చేసే విషయంలో ముస్లింలకు ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్ కీలక హెచ్చరిక జారీ చేశారు. యూపీలో ఇకపై రోడ్లపై నమాజ్ చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్నోలో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో సీఎం యోగి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రోడ్లను బ్లాక్ చేసి, నమాజ్ చేయడం సరికాదని సూచించారు. చట్టం అందరికీ సమానమే అన్నారు. "అందరూ నన్ను అడుగుతుంటారు. ఉత్తర ప్రదేశ్‌లో ప్రజలు రోడ్లపై నమాజ్ చేయరా అని. అలాంటిది ఇక్కడ ఉండదని చెబుతుంటా. కావాలంటే వెళ్లి చూడమని చెబతా. రోడ్లు ఉన్నవి రవాణా కోసం. ఎవరైనా రోడ్ల మీదకు వచ్చి ట్రాఫిక్ అడ్డుకోవాలని చూశారా..? ఇబ్బంది పెట్టారా..? రోడ్లపై ప్రజలు వెళ్లకుండా అడ్డుకునే హక్కు ఎవరికైనా ఉందా..? కొంతమంతి అడుగుతుంటారు.. తాము ఎక్కువ మంది ఉన్నప్పుడు ఇలా నమాజ్ చేయకుండా ఉండటం సాధ్యం కాదు కదా అని. మీ ఇంట్లో అంత స్థలం లేకపోతే.. దానికి అనుగుణంగా జనాభా తగ్గించుకోండి. అనవసరంగా జనాభా పెరగడాన్ని తగ్గించుకోవాలి. ప్రభుత్వ నిబంధన అంటే.. అది చట్టమే. అది అందరికీ సమానంగా వర్తిస్తుంది. నమాజ్ తప్పనిసరి. కానీ, మీ షిఫ్టుకు అనుగుణంగా చేసుకోండి. మేం ఆపం. కానీ, రోడ్లపై నమాజ్ చేయొద్దు" అంటూ యోగి వ్యాఖ్యానించారు. ముస్లింలు జనాభాను నియంత్రించుకోవాలని సూచిం చారు. ఇటీవల పశ్చిమ బెంగాల్‌లో పర్యటన సందర్భంగా కూడా యోగి ఆదిత్యనాథ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. కానీ, వాటిని టీఎంసీ పార్టీ ఖండించింది. ఇక, సీఎం యోగి తాజా వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

## సింహాల రక్షణకూ 'ఏఐ'

"ఇందుగలదు అందులేదు" అన్న చందంగా ప్రతీచోటకూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ వేగంగా విస్తరిస్తోంది. చివరకు సింహాల పరిరక్షణకూ ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నారు. మనదేశంలో ఆసియా సింహాలు సహజసిద్ధంగా జీవిస్తున్న ఏకైక ప్రాంతమైన గుజరాత్‌లోని గిర్ అడవుల్లో ఈ పైలట్ ప్రాజెక్టు ప్రారంభమైంది. గిర్ అడవుల్లో నుంచి అకస్మాత్తుగా రోడ్లపైకి, రైల్వే ట్రాక్‌లపైకి వచ్చే సింహాలను వాహన ప్రమాదాలు, రైలు ప్రమాదాల బారిన పడకుండా కాపాడటమే దీని లక్ష్యం. ఇంతకీ ఈ సెక్యూరిటీ టాస్క్‌ను ఏఐ ఎలా పూర్తి చేస్తుంది ఓ వైపు సింహాల కదలికలను, మరోవైపు అడవుల సమీపంలోని రోడ్లపై, రైల్వే ట్రాక్‌లపై వాహనాలు, రైళ్ల కదలికలను ఎలా పర్యవేక్షిస్తుంది డేంజర్ జోన్లలోకి ప్రవేశించే సింహాలను ఏఐ ఎలా కాపాడుతుంది ఈ కథనంలో తెలుసుకుందాం.

**సింహాలకు ఆ ప్రమాదాల గండం**

గిర్ అడవులు ప్రధానంగా గుజరాత్‌లోని జునాగఢ్, గిర్ సోమనాథ్, అమ్రేలి జిల్లాల్లో విస్తరించి ఉన్నాయి. ఈ అడవుల ప్రధాన పరిపాలనా కేంద్రం, పర్యాటక ప్రవేశ ద్వారం సాసన్ గిర్ అనే గ్రామంలో ఉంది. ఈ ఊరు జునాగఢ్ జిల్లాలోని తలాలా తాలూకాలో ఉంది. గిర్ అడవుల్లోని ఆసియా సింహాల సంఖ్య గత ఐదేళ్లలో 32.2 శాతం పెరిగి 674 నుంచి 891కి చేరింది. అయితే ఇదే రేంజులో వాటికి రోడ్డు ప్రమాదాలు, రైలు ప్రమాదాల ముప్పు పెరిగింది. సింహాలు సాధారణంగా రాత్రి వేళల్లోనే సంచరిస్తాయి. చీకటి, పొగమంచు, వర్షం ఉన్నప్పుడు దూసుకొచ్చే రైళ్లు, వాహనాల వేగాన్ని సరిగ్గా అంచనా వేయలేక అవి ప్రమాదాల బారిన పడుతుంటాయి. ఆసియా సింహాలకు పొంచి ఉన్న ఈ ముప్పును తగ్గించే దిశగా గుజరాత్ అటవీ, పర్యావరణ శాఖ మంత్రి అర్జున్ మోఢ్వాదియా కీలక ముందడుగు వేశారు.

**ఏఐ కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థ**

## ధాన్యం కొనుగోళ్ల జాప్యంపై రైతుల ధర్నా



**జగిత్యాల జిల్లా స్టాపర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండలం కలిగోట గ్రామంలో వరి ధాన్యం కొనుగోళ్లలో విపరీతమైన జాప్యం జరుగుతుందని నిరసిస్తూ సోమవారం రైతులు ధర్నా చేపట్టారు లారీల కొరత నేపంతో తూకం వేసిన ధాన్యం బస్తాలను రోజుల తరబడి మిల్లులకు తరలించడం లేదని వారు మండిపడ్డారు అధికారుల నిర్లక్ష్యం వల్ల అకాల వర్షాలు వస్తే తమ పంట పూర్తిగా పాడైపోయే ప్రమాదం ఉందని తక్షణమే కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రైతుల ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## తాండ్రియాల ఎక్స్ రోడ్డు వద్ద రైతుల ధర్నా

వరి కొనుగోళ్లలో విపరీతమైన జాప్యం



**జగిత్యాల కథలాపూర్ మహన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** కథలాపూర్ మండలం తాండ్రియాల ఎక్స్ రోడ్ వద్ద సోమవారం రోజున రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. వరి కొనుగోళ్లలో విపరీతమైన జాప్యం జరుగుతోందని తూకం వేసిన ధాన్యం బస్తాలను మిల్లులకు తరలించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు కాగా ఈ ధర్నాకు బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి లోక బాపురెడ్డి సంఘీభావం ప్రకటించి రైతులకు మద్దతుగా నిలిచారు.

## తెలంగాణ వడ్లకు కర్ణాటకలో భారీగా డిమాండ్

-మొదటిపేజీ తరువాయి

కర్ణాటకలోని తుంగ భద్ర డ్యామ్ 33 గేట్లకు మరమ్మతులు చేస్తున్నారు. ఫలితంగా కర్ణాటకలోని రాయచూరి, బళ్లారి, కొప్పళ తదితర జిల్లాల్లో క్రాప్ హాలిడే (పంట విరామం) ప్రకటించారు. అంతేకాదు బెంగళూరువాసులు తినే సన్న బియ్యం సింహభాగం ఈ ప్రాంతం నుంచే వెళ్లేదని పౌర సరఫరాల సంస్థ అధికారి పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో యాసంగి సన్న ధ్యానం కర్ణాటకలోని ఈ జిల్లాలకు ప్రస్తుతం గణనీయంగా వెళుతోందని తెలిపారు. ఇక రాష్ట్రంలోని వరి కోతలు ముందుగా మొదలయ్యే బోధన్? నియోజకవర్గం నుంచి దాదాపు రెండు లక్షల టన్నుల్ని ప్రధానంగా కర్ణాటక, మహారాష్ట్ర వ్యాపారులు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది.

**ఆంధ్ర వ్యాపారులు, రైస్ మిల్లర్లు సైతం**

ఏపీ వ్యాపారులు, రైస్ మిల్లర్లు రైతుల నుంచి సన్నధాన్యం భారీగా కొంటున్నారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల నుంచి ఏపీ, చైన్నై వ్యాపారులు మధ్యవర్తుల ద్వారా లావాదేవీలు నిర్వహిస్తున్నారు. మిర్యాలగూడలో పెద్ద సంఖ్యలో ఉండే మిల్లర్లు సైతం రైతుల నుంచి సన్న ధాన్యం కొంటున్నారు. యాసంగి సీజన్‌లో 90 లక్షల టన్నుల ధాన్యం కొంటామని పౌర సరఫరాల శాఖ ప్రకటించింది. క్షేత్రస్థాయిలో పరిస్థితుల్ని పరిశీలిస్తుంటే 75-80 లక్షల టన్నుల్లోపే ఉండొచ్చని పౌర సరఫరాల సంస్థ అధికారి అభిప్రాయపడ్డారు. సన్నధాన్యాన్ని ఇతర రాష్ట్రాల వ్యాపారులు కొంటుండటమే ప్రధాన కారణమని అన్నారు.

## వరి కొనుగోలులో జాప్యం చేయవద్దు

అడిషనల్ కలెక్టర్ బి ఎఫ్ లత



**జగిత్యాల కథలాపూర్ మహాన్ న్యూస్ ప్రతినిధి శ్రీనివాస్ గౌడ్** వరి కొనుగోలులో నిర్వాహకులు జాప్యం చేయవద్దని జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత పేర్కొన్నారు సోమవారం కథలాపూర్ మండలం బొమ్మెన దూలూర్ తాండ్రియాల గ్రామాల్లోని వరి కొనుగోలు కేంద్రాలను ఆమె తనకి చేశారు ఇప్పటివరకు ఎంత ధాన్యం కొనుగోలు చేశారు. నిలువ ఉన్న దాన్యం ఎంత అని నిర్వహకులను అడిగి తెలుసుకున్నారు. లారీల కొరత ఉండకుండా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్ తో ఫోన్ లో మాట్లాడారు.

మహాన్ న్యూస్

## నూతన అధ్యక్షులకు అభినందనలు తెలిపిన


మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి





**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 18:** షాద్‌నగర్ నియోజకవర్గంలో వివిధ మండలాల కు నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులకు కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పార్టీ బలోపేతం, ప్రజాసేవ, కాంగ్రెస్ సిద్ధాంతాల పరిరక్షణలో నూతన అధ్యక్షులు మరింత కృషి చేసి ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టాలని ఆకాంక్షించారు.
మీ నాయకత్వంలో పార్టీ మరింత బలపడుతూ నియోజకవర్గంలో ప్రజలకు చేరువ కావాలని కోరుకుంటూ మరోసారి శుభాకాంక్షలు తెలియజేశారు.


## 37 వసంతాల పెళ్లిరోజు జరుపుకుంటున్న కాకి ఈశ్వర్ ముదిరాజ్ ధర్మపత్ని గంగమ్మ గార్లకు అభినందనలు తెలుపుతూ కర్నాటి



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు 37 వసంతాల పెళ్లిరోజు జరుపుకుంటున్న కాకి ఈశ్వర్ ముదిరాజ్ వారి ధర్మపత్ని గంగమ్మ గార్లకు అభినందనలు శుభాకాంక్షలు ఆశీర్వాదాలు తెలుపుతూ మీ అక్క స్వర్గీయ కర్నాటి సుక్కమ్మ కొడుకుగా మీ బావ స్వర్గీయ కర్నాటి చంద్రయ్య కొడుకుగా మరియు కాకి యాదమ్మ ఇంటిలో పుట్టి కాకి సాయబ్బులు ఇంటిలో పుట్టి కర్నాటి సుక్కమ్మ ఇంటిలో పెరిగి అక్కడే పెద్ద చేసిన మా అమ్మ కర్నాటి సుక్కమ్మ అని మీ అందరూ జ్ఞాపకం ఉంచుకోవాలి అది నీకు కూడా తెలుసు నీ కంటే పెద్దవాడైన రాములు మామ లక్ష్మణ్ మామ వీళ్ళందరూ కూడా మా ఇంటిలోనే పెరిగి మా ఇంటిలోనే తిని మరి మా ఇంటి ముందు ఉన్నటువంటి 160 సంవత్సరముల వేప చెట్టు కింద మన అందరం కూడా ఆ జమానాలో ఆటలాడుకుంటూ పాటలు పాడుకుంటూ భాగవతంలో దాసరి వాళ్లు వాడిన పాటలను వారు వేసిన వేషధారణలో మనందరం కూడా వేసుకొని మురిసిపోయిన రోజులను మరొక్కసారి మరిచిపోకూడదు మనందరం కూడా చాలా సంతోషమైన జీవితాన్ని గడిపినామని చెప్పడానికి సంతోషిస్తున్నాను. మరియు యాదమ్మకు పుట్టినటువంటి ఐదుగురు కొడుకులు కూడా మా ఇంటిలోనే పెరిగినారని మా ఇంటిలోనే ఉండినారని మా ఇంటిలోనే తిని మా ఇంటి ముందు ఆడుకున్న ఆటలు పాటలు మరొక్కసారి ఈరోజు జ్ఞాపకం చేస్తున్నాను మా అమ్మగారు స్వర్గీయ కర్నాటి సుక్కమ్మ మరియు మీ అమ్మగారు స్వర్గీయ కాకి యాదమ్మ గారు వీరిద్దరు కూడా ఒక తల్లి బిడ్డల వలె ఒక చిన్నమ్మ చిన్నమ్మ బిడ్డ వలె చాలా అభినాభావ సంబంధాలు కలిగివుండిన కాకి యాదమ్మను కర్నాటి సుక్కమ్మను మీరే కాదు మేమందరం కూడా మరువలేము మరువజాలం మరియు నేడు మీరు 37 వసంతాల పెళ్లిరోజు జరుపుకుంటున్న సందర్భంగా మరొక్కసారి కాకి ఈశ్వర్ గారికి ధర్మపత్ని గంగమ్మ గార్లకు అభినందనలు శుభాకాంక్షలు తెలియపరుస్తూ మీరు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో భార్యాబిడ్డలతో బంగారు జీవితాన్ని గడపాలని కోరుకుంటూ మీ అక్క స్వర్గీయ కర్నాటి సుక్కమ్మ కొడుకుగా కర్నాటి చంద్రయ్య కొడుకుగా నేను మీ ఇద్దరికీ అభినందనలు శుభాకాంక్షలు ఆశీర్వాదాలు తెలుపుతూ మరి కాకి ఈశ్వర్ అంటేనే కాంగ్రెస్ మరి కాంగ్రెస్ అంటేనే కాకి ఈశ్వర్ మహేశ్వరం మండలంలో మహేశ్వరం నియోజకవర్గం లో ఎవరు ఎన్ని పార్టీలు మారినా ఎవరు ఎన్ని గడపలు తొక్కిన కాకి ఈశ్వర్ మాత్రం అదే కాంగ్రెస్ పార్టీని పట్టు వదలని విక్రమార్కుడిలా పయనిస్తున్న ఈశ్వర్ గారికి మీరు మరిన్ని పదవులు పొంది మహేశ్వరం మండలానికి ఒక మండల అధ్యక్షుడిగా ఒక ఎంపీపీగా ఒక జడ్పిటిసిగా మిమ్మల్ని చూడాలని మహేశ్వరం గ్రామ ప్రజలు మహేశ్వరం మండల ప్రజలు మహేశ్వరం నియోజకవర్గ ప్రజలు మరియు మీ సామాజిక వర్గానికి చెందినటువంటి ముదిరాజ్ ముద్దుబిడ్డలు అందరు కూడా ముక్తకంఠంతో కోరుకునే నాయకుడిగా ఎదగాలని కోరుకుంటూ నిన్ను అభిమానించే కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం సమాజమే నా ఇల్లు ప్రజలే నా దేవుళ్ళు ప్రజల కోసం ప్రగతి కోసం ఈ నా దేహం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి, ముఖ్య ఉద్దేశం మీతో పంచుకోవాలని కోరుకుంటూ స్వర్గీయ మీ అమ్మానాన్నలు కాకి యాదమ్మ కాకి సాయబులు గారి సమాధుల వద్దకు మీరిద్దరూ ఈరోజు సాయంత్రం వెళ్లి వారి సమాధుల వద్ద పూలమాలలతో పూల వర్షాలు కురిపించి మీ అమ్మానాన్న ఆశీర్వాదాలు పొందాలని కోరుకుంటూ మీ కర్నాటి ఎందుకనగా నీవు ఈరోజు ఈ స్థితిలో ఈ యొక్క హోదా ఇదంతా కూడా మీ అమ్మ మీ నాన్న పెట్టిన బిక్ష నీకు మరియు ఒకసారి 40 సంవత్సరాల గత చరిత్రను జ్ఞాపకం చేసుకొని అమ్మానాన్నల ఆశీర్వాదాలు పొందాలని అమ్మా నాన్నలకు మీ ఇద్దరు సాయంత్రం వారి యొక్క సమాధుల వద్దకు వెళ్లి పూజలు చేసి వారి పాదాలకు నమస్కారాలు తెలిపి రాగలరని మనవి నీ మేలు కోరే మీ అక్క కొడుకు కర్నాటి మనోహర్

## సమీకృత కలెక్టర్ భవనంలో ప్రజావాణికి ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్

సి. నారాయణరెడ్డి



**మహాన్ న్యూస్ రంగారెడ్డి జిల్లా బ్యూరో మే 18:** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి (92) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ--32, ఇతర శాఖలు - 60 , మొత్తం 92 దరఖస్తులు అందాయి. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి మాట్లాడుతూ జనాభా గణన-2027 కార్యక్రమంలో భాగంగా ఎన్యుమరేటర్లు ఇండ్ల గణన ప్రక్రియను నిబంధనలకు అనుగుణంగా సమర్థవంతంగా నిర్వహించాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలు వివరాలు ఖచ్చితంగా నమోదు చేయాలని తెలిపారు. జనగణన గృహ జాబితా ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు లేకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను పూర్తిస్థాయిలో నమోదు చేయాలని తెలిపారు. సర్వే ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. ప్రతి ఇంటిని కవర్ చేయాలని, ఎన్యుమరేటర్లు తమకు కేటాయించిన ఇండ్ల జాబితా బ్లాక్ లలో ఏ ఒక్క కుటుంబం మిగలకుండా అన్ని కుటుంబాల వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. సర్వేలో సేకరించే సమాచారం ఖచ్చితంగా నమోదు చేయాలని, డిజిటల్ ఎంట్రీలను సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. ఫీల్డ్ స్థాయిలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు జనగణన ప్రాధాన్యతను వివరించి ప్రజల సహకారం పొందాలని తెలిపారు. ఇంటింటి సర్వే ప్రక్రియను అధికారులు నిర్దేశిత గడువులోపు చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ( రెవెన్యూ), కిరణ్మయి (లోకల్ బాడీస్) జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాచులూరు గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టిన సర్పంచ్ సుమలత కృష్ణ



**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం మే 18** రాచులూరు గ్రామంలో గ్రామ సర్పంచ్ తిరుగమల్ల సుమలత కృష్ణ ఆధ్వర్యంలో డిఎంఎఫ్ నిధుల ద్వారా 6 లక్షల వ్యయంతో 114 మీటర్ల పొడవైన అండర్ డ్రైనేజీ పనులు చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో విలేజ్ సెక్రటరీ వెంకట్ రెడ్డి గారు వార్డు సభ్యులు కొత్త శేఖర్, దంతోజు రాజ్యలక్ష్మి, గానుగుపేట శేఖర్, గానుగుపేట రాజు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని గ్రామ అభివృద్ధికి తమ సహకారం అందించారు గ్రామ ప్రజలకు మెరుగైన పారిశుద్ధ సౌకర్యాలు కల్పించే దిశగా ఈ పనులు కొనసాగుతున్నాయి

## నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలి లేదంటే హెచ్ ఎం డబ్ల్యు ఎస్ బి అన్ని కార్యాలయాలను ముట్టడిస్తాం ఎమ్మెల్యే కేపీ వివేకానంద బి ఆర్ ఎస్.

**మహాన్ న్యూస్ మే 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి రవీందర్ గౌడ్ కుర్ర.**







కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లో ఐడిపిఎల్ వద్ద గల హెచ్ఎం డబుల్ ఎస్ బి జనరల్ మేనేజర్ కార్యాలన్నీ ముట్టడించి ధర్నా చేసిన ఎమ్మెల్యే కేపీ వివేకానంద, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు. ఈ కార్యక్రమంలో చింతల్ డివిజన్ సమస్యలు, భగత్ సింగ్ నగర్ లో గత కొన్ని రోజుల నుండి పొల్యూషన్ సమస్య, చింతల్లో డ్రైనేజీ సమస్య, నీవు లాల్ బహదూర్ నగర్ లో నీటి సమస్య, వల్లభాయ్ పటేల్ నగర్ లో నీటి సమస్యలపై డివిజన్ సీనియర్ నాయకులు ఎమ్మెల్యేతో కలిసి జనరల్ మేనేజర్ మాధవి లత ఆఫీసర్ కు పూర్తి వివరాలతో తెలియపరచిన మహమ్మద్ రఫీ. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు మహిళా నాయకురాలు లు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.


## చిత్రపటంలో దంపతులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ గార్లు. కాంగ్రెస్.





**మ హన్ న్యూస్ మే 18 మేడ్చల్ జిల్లా ప్రతినిధి కుర్ర రవీందర్ గౌడ్.**
కుత్బుల్లాపూర్ నియోజక వర్గం:---18-05-2026 , కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీ కూన శ్రీశైలం గౌడ్ మరియు శ్రీమతి దంపతుల వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మహాన్ న్యూస్ సి ఓ, ( షీ) .. సుజాత గౌడ్, మరియు విలేకరుల బృందం.

## కమల బెనివాల్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్





**మహాన్ న్యూస్ ప్రతినిధి అయిల్ల నర్సింహా గౌడ్ మహేశ్వరం** నేడు స్వర్గీయ కమల బెనివాల్ గారి వర్ధంతి వీరు రాజకీయ నాయకురాలు భారతీయ వేత్త వీరి యొక్క జననం, 12,1,1927, ఆ రోజున జన్మించినారు భారతీయ రాజకీయ వేత్త ఆమె ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకురాలు ఆమె వివిధ పదవులపై మంత్రిగా రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రిగా పని చేసినారు తరువాత 2009 నుండి 2014 మధ్య వివిధ భారతీయ రాష్ట్రాలకు గవర్నరుగా పని చేసినారు 1954లో 27 ఏళ్ల వయసులో రాజస్థాన్ లో తొలి మహిళా మంత్రిగా అయ్యారు ఏ ఈశాన్య రాష్ట్రానికి అయిన ఆమె తొలి మహిళ గవర్నర్ గా పని చేసినారు స్వాతంత్ర పోరాటంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ గారు ఆమెకు తామ్ర పత్రం పురస్కారం అందించినారు రాజస్థాన్ ఉపముఖ్యమంత్రిగా 25 1 2003 నుండి 2003 డిసెంబర్ 8 వరకు పని చేసినారు వ్యక్తిగత వివరాలు వీరి యొక్క జననము, 12,1,1927, గోరీరు రాజపుతాన ఏజెన్సీ బ్రిటిష్ ఇండియా వీరి మరణము, 15,5,2024, అప్పటికి వారి యొక్క వయస్సు 97 సంవత్సరములు వీరు జైపూర్ రాజస్థాన్ భారతదేశం జాతీయత భారతీయురాలు రాజకీయ పార్టీ భారత జాతీయ కాంగ్రెస్ జీవిత భాగస్వామి రామచంద్ర బెనివాల్ సంతానం 5 మంది వీరి కళాశాల మహారాణి కళాశాల విద్యాభ్యాసం పూర్తి అయిన తరువాత ఆమె భారత కాంగ్రెస్ పార్టీలో చేరారు 1954లో 27 సంవత్సరాల వయసులో ఆమె శాసనసభకు ఎన్నికయ్యారు రాజస్థాన్ ప్రభుత్వంలో మంత్రిగా అయ్యారు రాజస్థాన్లో 1954 నుండి వరుసగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం లో బెనివాల్ మంత్రిగా ఉన్నారు వీరు, వీరి శాఖలు గృహం వైద్యం ఆరోగ్యం విద్య వ్యవసాయం లో సహా పలు ముఖ్యమైన శాఖలను కలిగి ఉన్నారు అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం లో ఆమె రెవెన్యూ మంత్రిగా ఉన్నారు. 1980 నుండి 1990 వరకు ఒక శతాబ్దం పాటు ఆమె రాజస్థాన్ ప్రభుత్వంలో క్యాబినెట్ మంత్రిగా ఉన్నారు ఈ సమయంలో ఆమె వ్యవసాయం పశుపోషణ నీటిపారుదల లేబరు ఉపాధి విద్య కళ సంస్కృతిక పర్యాటకం సమగ్ర గ్రామీణ అభివృద్ధి వంటి పోర్టు పోలియోను పూర్తి వైవిధ్యాన్ని కలిగి ఉన్నారు 1993లో ఆమె మంత్రిగా పనిచేయలేదు బైపూరులోని భైరత్ ప్రస్తుతం విరాట్ నగర్ నుండి శాసనసభకు ఎన్నికయ్యారు ఆమె మళ్ళీ సుదీర్ఘ కెరీర్లో రాష్ట్ర కాంగ్రెస్ పనితీరుతో సన్నిహిత సంబంధాలు కలిగి ఉంది ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ సభ్యురాలు 1977 ఎన్నికల సమయంలో ఆమె ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జాయింట్ సెక్రటరీగా ఉన్నారు రాజస్థాన్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా బాధ్యతలు నిర్వహించినారు బెనివాల్ రాజస్థాన్ రాష్ట్ర ప్రభుత్వంలో చాలా కాలం పాటు మంత్రిగా వివిధ క్యాబినెట్ పదవులు కలిగి ఉన్నారు మంత్రిగా ఆమె రాజస్థాన్ ప్రభుత్వానికి దాదాపు 50 సంవత్సరాలు పని చేసినారు గవర్నర్గా పనిచేసిన వివిధ రాష్ట్రాలు ఆమె త్రిపుర గవర్నర్గా 2009 అక్టోబర్ 15 నుండి 2009 నవంబర్ 26 వరకు గుజరాత్ గవర్నర్గా 2009 నవంబర్ 27 నుండి 2014 జూలై 6 వరకు మేజోరం గవర్నర్గా 2014 జూలై 6 నుండి 2014 ఆగస్టు ఆరు వరకు పని చేసినారు ఈశాన్య భారత దేశంలోని ఏ రాష్ట్రానికైనా ఆమె మొదటి మహిళా గవర్నరుగా పనిచేసినారు నేడు వీరి యొక్క వర్ధంతి సందర్భంగా నివాళులర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తూ కర్నాటి మనోహర్ మహేశ్వరం ప్రజా సేవకుడు బీసీ ఉద్యమ నాయకుడు ఆల్ ఇండియా, వీవర్స్ ఫెడరేషన్ కోర్ కమిటీ సభ్యులు కర్నాటి మనోహర్ మహేశ్వరం మరియు మహేశ్వరం నియోజకవర్గ ఫ్యూచర్ సిటీ జేఏసీ గౌరవ అధ్యక్షులు కర్నాటి మనోహర్

మహాన్ న్యూస్

# గోవా అంతర్జాతీయ సదస్సులో "హ్యూమన్ రైట్స్ డిఫెండర్ అవార్డు

-- 2026" అందుకున్న తిమ్మాపూర్ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్



**మహాన్ న్యూస్,దుబ్బాక మే 18:** దుబ్బాక మండలం, తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ సామాజిక ఉద్యమకారుడు, గ్రామ సర్పంచ్ గుర్రాల శ్రీనివాస్‌కు అంతర్జాతీయ స్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. గోవాలో మే 16వ తేదీన అత్యంత వైభవంగా నిర్వహించిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ కాన్ఫరెన్స్ -- 2026 కార్యక్రమంలో ఆయనకు "హ్యూమన్ రైట్స్ డిఫెండర్ అవార్డు -- 2026" ప్రదానం చేశారు. దేశవ్యాప్తంగా మానవ హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, రాజ్యాంగ హక్కుల సాధన కోసం కృషి చేస్తున్న ప్రముఖ సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, ప్రజాసంఘాల నాయకులు, మేధావులను ఒకే వేదికపైకి తీసుకువచ్చిన ఈ అంతర్జాతీయ సదస్సు విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది. సమాజంలో అణగారిన వర్గాల పక్షాన నిలబడి సేవలందిస్తున్న వ్యక్తులను గుర్తించి సత్కరించడం ఈ సదస్సు ముఖ్య ఉద్దేశ్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు అడ్వకేట్ రాగసందేశ్, నేషనల్ ప్రెసిడెంట్ శ్రీ కొంగర అనిల్ కుమార్ చేతుల మీదుగా గుర్రాల శ్రీనివాస్ అవార్డును స్వీకరించారు. సభలో ఈ ఘట్టం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పలువురు ప్రముఖులు మాట్లాడుతూ, గ్రామీణ స్థాయి నుంచి మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న నాయకులకు ఇలాంటి అంతర్జాతీయ స్థాయి గుర్తింపులు రావడం సమాజానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. గుర్రాల శ్రీనివాస్ గత అనేక సంవత్సరాలుగా దళితులు, బడుగు బలహీన వర్గాలు, అణగారిన సమాజాల సమస్యలపై నిరంతరం స్పందిస్తూ ప్రజల గొంతుకగా నిలుస్తున్నారు. సామాజిక అన్యాయం, వివక్ష, హక్కుల ఉల్లంఘనలపై ఆయన చేస్తున్న పోరాటం అనేక మంది బాధితులకు న్యాయం అందించే దిశగా కీలక పాత్ర పోషిస్తోందని సభలో పలువురు కొనియాడారు. గ్రామీణ ప్రాంతాల్లో రాజ్యాంగ చైతన్యం, సామాజిక అవగాహన పెంపొందించడంలో ఆయన పాత్ర విశేషమని అభిప్రాయపడ్డారు. సమాజ సేవలో ఆయన చేస్తున్న విశిష్ట కృషికి గుర్తింపుగా అంబేద్కర్ జాతీయ అవార్డు (దీూూ) కూడా ఆయన అందుకున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమానత్వ సమాజ నిర్మాణం కోసం ఆయన చేస్తున్న కృషిని సదస్సులో పాల్గొన్న పలువురు ప్రముఖులుప్రత్యేకంగాప్రశంసించారు.సదస్సులో జరిగిన చర్చల్లో మానవ హక్కుల పరిరక్షణ అనేది కేవలం బాధ్యత మాత్రమే కాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థకు మూలస్తంభమని వక్తలు పేర్కొన్నారు. బలహీన వర్గాల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడే నాయకులను ప్రోత్సహించడం ద్వారా సమాజంలో మరింత చైతన్యం పెరుగుతుందనిఅభిప్రాయపడ్డారు. అవార్డు స్వీకరించిన అనంతరం గుర్రాల శ్రీనివాస్ మాట్లాడుతూ, "ఈ గౌరవం నా ఒక్కరికి సంబంధించినది కాదు. సమాజంలో న్యాయం కోసం, హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి సామాన్యుడికి చెందిన గౌరవం ఇది. భవిష్యత్తులో కూడా రాజ్యాంగ పరిరక్షణ, మానవ హక్కుల సాధన, సామాజిక న్యాయం కోసం మరింత కట్టుబాటుతో పనిచేస్తాను" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మానవ హక్కుల సంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, ప్రజాసంఘాల నాయకులు, అభిమానులు గుర్రాల శ్రీనివాస్‌కు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి సిఫారసుతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

కొందుర్గు మండల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ చేసిన మండల ప్రజాప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు



**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 18:** కొందుర్గు మండల కేంద్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారి సిపారసుతో మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్దిదారులకు పంపిణి చేశారు మండల ప్రజాప్రతినిధులు, నాయకులు. కొందుర్గ్ మండలం లోని కొందుర్గ్ గ్రామానికి చెందిన నస్కంటి చెన్నయ్య,ఉత్తరస్పల్లి గ్రామానికి చెందిన ఎండి ఆక్బాల్,లక్ష్మీదేవుపల్లి గ్రామానికి చెందిన కావాలి ఉమ్మ,చిన్న ఉమేంత్యాల అనేకాల రాములు చిన్నెల్కిచర్ల గ్రామానికి చెందిన జె.వెంకటమ్మ తదితరులకు మంజూరైనా 237000 విలువగల చెక్కులను పంపిణి చేశారు.తన సిపారసుతో మంజూరైనా చెక్కులను అందించినందుకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి గారికి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ధన్యవాదములు తెలుపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జేడ్పిటీసీ తనయడు రామకృష్ణ కొందుర్గ్ సర్పంచ్ చౌడాపురం ప్రభాకర్, ఉమేంత్యాల గ్రామ సర్పంచ్ జ్యోతి శ్రీనివాసరెడ్డి, మహదేవపూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి, ఉత్తరస్పల్లి గ్రామ సర్పంచ్ గీతానందు గారు, విశ్వనాథపూర్ గ్రామ సర్పంచ్ సుండు శ్రీలత రాములు, లక్ష్మీదేవునిపల్లి గ్రామ సర్పంచ్ అనుషదమోదర్, మాజీ సర్పంచులు మహదేవపూర్ రామచంద్రయ్య,ఉమేంత్యాల నర్సింలు,అయోధ్యాపూర్ గోపాల్ నాయక్,చెర్కుపల్లి ప్రేమ్ కుమార్,ఉప సర్పంచ్లు హలీం , మాజీ ఉప సర్పంచ్ నర్సింలు గౌడ్, కొందుర్గ్ వార్డ్ మెంబర్స్ వాసూరి, లింగం, నవీన్, మహదేవపూర్ వార్డ్ మెంబర్ గణేష్,తంగేడుపల్లి వార్డ్ మెంబెర్ ప్రవీణ్ , లక్ష్మీదేవునిపల్లి పసుపుల నర్సింలు, కొనింటి సందీప్,గంగానగూడం బాలరాజ్, గూడం చెన్నయ్య, వెంకటేష్ కుంటోళ్ల,అనరం రవీందర్ గౌడ్ , శ్రీరంగాపూర్ మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు యాదయ్య , లక్ష్మణ్, అనంతరాములు, చిట్యాల రవీందర్ , పామిడి నగేష్, నక్క రమేష్, డి చంద్రయ్య, జూ పర్మల రెడ్డి, ఎ నగేష్, వీరేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, బోయ ప్రశాంత్, అనగల ఆనంద్, పవన్ కల్యాణ్, చింటూ మండల్ సోషల్ మీడియాతదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ బి సంస్థల చైర్మన్ రాజేష్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానోత్సవం



**మహాన్ న్యూస్,దుబ్బాక మే 18:** ఆదివారం నాడు చెన్నై లోని భారతీయ విద్యా భవన్ ఆడిటోరియం లో ప్రపంచం లో ప్రసిద్ధి గాంచిన యూనివర్సిటీలలో ఒకటైన యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ వారు భారత దేశం లో విశిష్ట కృషి, వారి వారి రంగాలలో నైపుణ్యం కనబరిచి సమాజానికి మార్గదర్శకంగా ఉన్న వ్యక్తులను గుర్తించి వారికి యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్ లతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ఐ ఎన్ బీ సంస్థల అధినేత రాజేష్ కు యూనివర్సిటీ వారు, రాజేష్ మీడియా రంగం లో చేసిన విశిష్ట కృషికి , గత పదిహేను సంవత్సరాలుగా మీడియా రంగం లో ఉంటూ ఎన్నో సమస్యల పట్ల స్పందిస్తూ తద్వారా సమాజానికి , దేశానికి ఉపయోగ పడే విధంగా ఐ ఎన్ బి సంస్థలను స్థాపించి , నిర్విరామంగా సంస్థలను కొనసాగిస్తూ , మీడియా రంగం లో చేసిన విశిష్ట కృషి కి గాను ,యునైటెడ్ అమెరికన్ యూనివర్సిటీ వారు రాజేష్ కు జర్నలిజం లో గౌరవ డాక్టరేట్ తో సన్మానించారు. ఈ కార్యక్రమం లో తమిళనాడు హై కోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ వెంకటేశన్, అడిషనల్ డిస్ట్రిక్ట్ జడ్జి జస్టిస్ ఎం.రాజ్యలక్ష్మి, విశ్రాంత అసిస్టెంట్ డిస్ట్రిక్ట్ జడ్జి ఆంధ్రప్రదేశ్ జస్టిస్ హరి దాస్,అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ తమిళనాడు ఆర్.రామకృష్ణన్ ఐ పి స్ ,వైస్ ఛాన్సలర్ ప్రో, అమృత వల్లి, ఢిల్లీ మైనారిటీస్ కమిషన్ మెంబర్ అనస్థస్య గిల్, ఆఫ్రికా ఇండియా ఎకనామిక్ చీఫ్ ఫైనాన్సియల్ అధికారి ఎం ఎస్ నిత్య గుప్తా, తదితర ముఖ్య అతిథులు పాల్గొన్నారు

## ప్రభుత్వ అధికారుల బదిలీలు సర్వసాధారణం...వారి సేవలు అమోఘం...

కొందుర్గ్ యం పి డి ఓ గారి వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న మండల అధ్యక్షులు కోగూరి పురుషోత్తం రెడ్డి గారు



**షాద్ నగర్ మహాన్ న్యూస్ మే 18 :** కొందుర్గ్ మండలంలోనీ స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో. మండల డెవలప్ మెంట్ అధికారి గారు ఐన వి ఎల్ అనురాధ గారు రూరల్ డెవలప్ మెంట్ మరియు ఉన్నత అధికారిగా ప్రమోషన్ పై వెళుతున్న శుభ సందర్భంగా మండలంలోని వివిగ గ్రామాల సర్పంచ్లు హాజరైన ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా హాజరైన అధికార పార్టీ మండల అధ్యక్షులు కోగూరి పురుషోత్తం రెడ్డి గారు మాట్లాడుతూ ఎంతో నిబద్ధత ఇంతకాలం సేవలందించిన యం పి డి ఓ గారు నేడు ప్రమోషన్ పై ఉన్నత అధికారిగా వెళ్ళటం చాలా సంతోష కరమైన విషయం ప్రభుత్వ అధికారులకు బదిలీలు సర్వ సాధారణము వారు ఎక్కడ ఉన్నా మంచి చేస్తూ ప్రజల మన్ననలు పొందుతూ కీర్తించబడ్డాలని కోరుతున్నానని ఆయన అన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు అనగా పర్వతాపూర్ సర్పంచ్ బోయ అశోక్ ఏలికి చర్ల సర్పంచ్ రాజకుమార్ బైరంపల్లి సర్పంచ్ పెద్దింటి జంగమ్మ – శ్రీకాంత్ కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీటి సి సభ్యులు బుద్వేలు మల్లేశ్ గౌడ్ రాములు గౌడ్ గోపాల్ ఇంకా వివిధ గ్రామ పంచాయతీ సెక్రటరీ లు పాల్గొన్నారు...

## ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలి

అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి ఆదేశం



**మహాన్ న్యూస్ రంగారెడ్డి బ్యూరో మే 18 :** సోమవారం అదనపు కలెక్టర్(రెవెన్యూ) చంద్రారెడ్డి ఆధ్వర్యంలో జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డి.ఎం., డీసీఎస్ఓ, డీఆర్‌డీఓ, డీఎంఓ, డీఎల్ఎంఓ, డీసీఓ ,రైస్ మిల్లర్లు పాల్గొన్నారు. జిల్లాలో 40,000 మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తూ ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాము. ఇప్పటి వరకు 37 పీపీసీ కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. వీటి ద్వారా 7,187 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగింది. ఇందుకు గాను రైతుల ఖాతాల్లో రూ.6 కోట్లు జమ చేయడం జరిగింది. సమావేశంలో అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి జిల్లాలోని అన్ని శాఖల అధికారులకు క్షేత్ర స్థాయి పర్యటనలు నిర్వహించి, ఫీల్డ్ స్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.
రైస్ మిల్లర్లు తమ సామర్థ్యానికి అనుగుణంగా ధాన్యాన్ని అన్‌లోడ్ చేసుకోవాలని, ఎలాంటి నాణ్యత కోతలు (తరుగు) విధించకుండా ధాన్యాన్ని స్వీకరించాలని అలాగే మిల్లుల వద్ద ఏ వాహనం కూడా ఒక రోజు కంటే ఎక్కువ కాలం నిల్వ ఉండకూడదని హెచ్చరించారు. ఈ విషయంలో ఏవైనా ఉల్లంఘనలు గమన

## "ఎన్నికల హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసిన చంద్రబాబు ప్రభుత్వం"...







పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత సామాన్య ప్రజలపై భారం మోపుతున్న కూటమి ప్రభుత్వం...పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేస్తూ నందిగామ మాజీ శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు గారి ఆధ్వర్యంలో వినూత్న నిరసన ర్యాలీ... ర్యాలీలో భారీ సంఖ్యలో పాల్గొన్న వైసీపీ శ్రేణులు,ప్రజలు... ఎడ్లబండిపై ఎక్కి నిరసన వ్యక్తం చేసిన జగన్మోహనరావు గారు ... ఎడ్లబండి లాగుతూ "ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి" అంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిన డాక్టర్ జగన్మోహనరావు గారు... పెట్రోల్, డీజిల్ ధరల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలిపిన కూటమి ప్రభుత్వం వెంటనే ధరల మంటను తగ్గించాలని డిమాండ్ చేశారు. నందిగామ గాంధీ సెంటర్ నుండి =ఋూ కార్యాలయం వరుకు ఏడ్ల బండి లాగుతూ =ఋూ కార్యాలయానికి చేరుకొని వినతిపత్రం సమర్పించారు.
ఈ నిరసన కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ మస్తాన్ రాష్ట్ర,జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు,సోషల్ మీడియా నాయకులు మరియు అభిమానులు పాల్గొన్నారు.

## పల్సి చోండి గ్రామాలలో పలు కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే.



**మహన్ న్యూస్ మే (18) నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని పల్సి చోండి** గ్రామాలలో పలు కుటుంబ సభ్యులకు ముదోల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే .ముదోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ భోంస్లే నారాయణరావు పటేల్.మండల నాయకులతో కార్యకర్తలతో కలిసి పరామర్శించారు.పల్సి గ్రామంలో పురం శెట్టి గణేష్ కుటుంబ సభ్యులకు.దేవర గజ్జరం కుటుంబ సభ్యులకు.చోండి గ్రామంలో దాసరి వెంకటేష్ కుటుంబ సభ్యులకు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు పరామర్శించిన వారిలో జిల్లా అధ్యక్షులు రామచంద్ర రెడ్డి.నిర్మల్ జిల్లా సెక్రెటరీ జాదవ్ దత్తరాం.నిర్మల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బంక బాబు.ముదోల్ కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షులు శంకర్ చంద్రి. తానూర్ మండల మాజీ ఎంపీపీ చంద్రకాంత్.తానూర్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుడలిక్.కుబీర్ మండల అధ్యక్షులు బషీరుద్దీన్.కుబీర్ మండల జనరల్ సెక్రెటరీ పానాది శివాజీ. మాజీ ఎంపీటీసీ కొట్టె హనుమన్లు. ఆత్మ డైరెక్టర్ సందీప్.పడిపెల్లి బాబు. యువ నాయకులు పురం శెట్టి రవి .కవిత రాజు చారి. పల్సి గ్రామ సర్పంచ్ . విలాస్ మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఫకీర్ నాయక్ తండ 3 సిసి రోడ్లు పనులను ప్రారంభించిన గ్రామ సర్పంచ్ .



**మహన్ న్యూస్ మే(18) నిర్మల్ జిల్లా కుబీర్ మండల్.ఫకీర్ నాయక్ తండ 3 లో** సిసి రోడ్లు మహాత్మా గాంధీ ఉపాధి హామీ 15 లక్షల నిధులతో మంజూరు అయినది. సోమవారం నాడు మహాత్మా గాంధీ ఉపాధి హామీ15 లక్షల నిధులతో మంజూరు సి సి రోడ్లు పనులను గ్రామ సర్పంచ్ క్రాంతి రాజ్ చవాన్ మండల నాయకుల చేతులు మీదుగా సిసి రోడ్ పనులను ప్రారంభించారు. గ్రామ సర్పంచ్ క్రాంతి రాజ్ చవాన్ మాట్లాడుతూ . మా గ్రామానికి సిసి రోడ్డు మంజూరు చేయించిన మాజీ ఎమ్మెల్యే బోస్లే నారాయణరావు పటేల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ సర్పంచ్ క్రాంతి రాజ్ చవాన్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ప్రధాన లక్ష్యం అన్నారు.సిసి రోడ్డు ప్రారంభించిన కార్యక్రమంలో. నిర్మల్ జిల్లా జనరల్ సెక్రెటరీ బంక బాబు.కుబీర్ మండల అధ్యక్షులు బసిరోద్దీన్.కుబీర్ మండల్ జనరల్ సెక్రెటరీ పానాది శివాజీ.సిర్పలి సర్పంచ్.జామ్ గావ్ సర్పంచ్ .బెల్ గావ్ తాండ సర్పంచ్ గోకుల్ .జూమ్డ గ్రామ సర్పంచ్ అగు మారుతి.చోండి గ్రామ సర్పంచ్. జీడి నాయక్. గ్రామ నాయక్ .కారోబారి. వార్డు మెంబర్లు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY EDA. SUJATHA, PRINTED AT, H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325.
PUBLISHED AT H. No. 4-24,Kollapadakal, Maheswaram mandal. Rangareddy district. Telangana. 509325. EDITOR : EDA. SUJATHA RNI NO : APTEL/2022/82921, CELL NO: 76740 77551